మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం । 23 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 6

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**పెన్‌పహాడ్ సెప్టెంబర్ 22 మనం న్యూస్:** పోలీస్‌స్టేషన్‌ల తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం మండల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పోలీస్‌స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి, గౌరవ వందనం పలికారు. స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి సంబంధించిన టర్న్‌అవుట్ కిట్, పోలీస్ డైరీని పరిశీలించారు. మండల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలను స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. పిర్యాధు చేసే బాధితులకు న్యాయం జరిగేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ సిస్టం, సిసి కెమెర పనితీరు, సెక్షన్ విధులు, ఎస్‌హెచ్ఓ విధులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీల అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణే నెం.1: మంత్రి

**సూర్యాపేట సెప్టెంబర్ 22 మనం ప్రతినిధి:** మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, దేశంలోనే ఎక్కడలేని విధంగా మైనార్టీలకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్‌లో గల చిన్న మజీద్ సమీపంలో ముస్లీం సోదరుల చిరకాల వాంఛఅయిన మైనార్టీ కమ్యూనిటీ హాలుకు రూ. 80 లక్షల వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత పాలనలో పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకులాగానే చూసాయే తప్ప వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదని, స్వాతంత్ర్యం సిద్ధించి ఆరు దశాబ్దాలు దాటిన మైనార్టీల బతుకులు మారలేదని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వత ముస్లీం సోదరుల జీవితాలలో వెలుగులు నిండాయని తెలిపారు. షాదీముభారక్, మైనార్టీ గురుకులాలు, ఓవర్సిస్ స్కాలర్‌షిప్‌లు, ఇమాం, మౌలీలకు గౌరవ వేతనం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లు, పోటీ పరీక్షలకుం ఉచిత శిక్షణ లాంటి అనేక కార్యక్రమాలను మైనార్టీల ప్రగతికి మైలురాయిగా నిలుస్తున్నాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. మైనార్టీల కోసం 206 ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేయడం జిరిగిందని, నిరుపేద ముస్లీం విద్యార్థులు విదేశాలలో చదువుకునేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద ఒక్కో విదాయర్థికి రూ. 20 లక్షలకు పైగా ఇస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట వ్యాపార, వాణిజ్య రంగాలలో ఎంతో మెరుగుపడిందని, మెట్రో నగరాలకు దీటుగా వచ్చే 3 ఏండ్లలో జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దుతానని, ఐటి రంగంలో హైదారాబాద్ తర్వాత సూర్యాపేట అవుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కౌన్సిలర్‌లు తాహేర్ పాషా, గండూరి రాధిక, జహీర్, మైనార్టీ నాయకులు ఘాయాజ్, మౌలానా అత్తర్ సాహెబ్, హాఫీజ్, కాలీల్, రియాజ్, సయ్యద్ సలీం, హజీజ్, గౌస్ నజీర్ తదితరులు పాల్గోన్నారు.

**కళ్యాణ లక్ష్మీ చెక్కుల అందజేసిన మంత్రి**

ప్రభుత్వం మహిళ సంక్షేమానికి అధిక ప్రధాన్యత ఇస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాత వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని 455 మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఆడపిల్ల బరువు కాదని, సృష్టికి మూలమని, మహిళలను అన్ని రంగాలలో సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. వారి అభిరుచి మేరకే పథకాలను రూపోందించి పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నమని అన్నారు. గత పాలనలో అభివృద్ధిని ఈ పాలనలో అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ఉమ్మడి నల్లగొండలో త్రాగు, సాగునీటి సమస్య, విద్యుత్ గోసలతో రైతులు కష్టాలు పడ్డారని గుర్తుచేశారు. సూర్యాపేట 243, చివ్వెంల 68, పెన్‌పహాడ్ 100, ఆత్మకూర్ ఎస్ 44 మొత్తం 455 మంది లబ్ధిదారులకు రూ. 96.57 కోట్ల విలువగల చెక్కులను అందజేశారు.



## మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా మండల పరిషత్ కార్యాలయం సందర్శించడం జరిగింది. ప్రధానంగా పి ఆర్ మరియు ఆర్ డి చేపడుతున్న కార్యక్రమల గురించి రివ్యూ నిర్వహించడం జరిగింది. నూతననంగా మంజూరి అయినా గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. హరితహారంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రతి రోజు పారిశుధ్య పనులను చేపట్టాలని ఆదేశించారు. కంపోస్ట్ షెడ్ నందు ఎరువుల తయారీ చేయాలనీ సూచించారు. ఈ సమావేశం లో ఎంపీ ఓ పద్మావతి, ఏఈ సునీత, సూపెరడెంట్ విక్టర్ జోబ్ , ఏపీవో రమేష్, ఏపిఎం కిరణ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్, హాస్టల్ వాల్ఫేర్ అధికారులు, ఈసీ, టీఏఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాను క్షయ రహిత ప్రాంతంగా చేయాలి


**– క్షయ వ్యాధిపై విస్తృత ప్రచారం కల్పించాలి – సంబంధిత అధికారులు, డాక్టర్లను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ కోరారు**



**నల్గొండ –సెప్టెంబర్ 22 (వనం ప్రతినిధి ):** జిల్లాను క్షయ రహిత ప్రాంతంగా చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ సంబంధించిన డాక్టర్లను అధికారులను కోరారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డాక్టర్లు సమన్వయంతో టీబీ నివారణకు కృషి చేయాలని ఆయన తెలిపారు. టీబీ నివారణకు పీహెచ్ సి ల వారిగా ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా విస్తృత ప్రచారం గావించి స్పెషల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి మెడికల్ క్యాంపులో డయాబెటిక్, పోస్ట్ కోవిడ్, టీబీ కేసులు, కిడ్నీ, క్యాన్సర్, సిఓపిడి, హెచ్ఐవి, ఇతర వ్యాధులు ఉన్నవారిని గుర్తించి వారికి తెమడ టెస్టులు కూడా ప్రత్యేకంగా చేయాలన్నారు. డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డెంగ్యూ కేసుల విషయంలో డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వైరల్ ఫీవర్ టెస్టులను పెంచాలన్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో డెంగ్యూ నివారణకు లేబర్ అడ్డా వర్కర్లకు, హమాలి వర్కర్లకు విధిగా పరీక్షలు చేయాలన్నారు. మునిసిపల్, పంచాయతీ, మలేరియా అధికారులు సమన్వయం చేసుకొని పనులు చేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ కేసుల నివారణకు మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండలాల వారిగా ఫీవర్ టెస్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు తగిన ప్రణాళిక ప్రకారం టీం వర్క్ చేయాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆరోగ్య మహిళ శిబిరాలలో ఎక్కువ సంఖ్యలో మహిళలకు అత్యధిక పరీక్షలు చేయడం శుభపరిణామం అని అన్నారు. ఇందుకు కృషి చేసిన డాక్టర్లను ఆయన అభినదించారు. డిప్యూటీ డిఎంఅండ్హెచ్వోలు అన్ని రకాల టెస్టులు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గణేష్ మండపాల వద్ద కూడా దోమలు లేకుండా ఫాగింగ్, ఇతర పారిశుద్ధ చర్యలు చేపట్టాలని సంభందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, తెలంగాణ రాష్ట్ర టీబీ ప్రోగ్రాం జాయి%శీ%ట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ ఓ లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ అరుంధతి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, నల్లగొండ జిల్లా జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం డాక్టర్ స్టెల్లా, డాక్టర్ శ్రీ గుణ, మోత్కూరు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పేట అభివృద్ధిని విద్యార్థులకు వివరించిన మంత్రి

**సూర్యాపేట సెప్టెంబర్ 22 మనం ప్రతినిధిః** సూర్యాపేట జిల్లా కేంద్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదారాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న సూమారు 200 మంది విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇతర ప్రాంతాల అభివృద్ధిని గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యాపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను రూ. 30 కోట్ల వ్యయంతో ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించడం జరిగిందని, మినీ ట్యాంక్ బండ్ పరిసరాలు, మహప్రస్థానం, చూస్తుంటే హైదారాబాద్‌ను చూస్తున్నంటే ఉందని మంత్రికి విద్యార్థులు తెలిపారు. ఎడ్యూకేషన్ టూర్‌లలో భాగంగా పేటను సందర్శించేందుకు వచ్చిన విద్యార్థులకు అభివృద్ధి పనుల నిర్మాణ ప్రత్యేకతను మంత్రి వివరించారు. వెంటిలేటర్‌లు, బ్లోయర్లతో నిమిషానికి 26 సార్లు లోపలి గాలిని ఫిల్టర్‌ను చేసి బయటికి పంపేలా ఎయిర్ వెంటిలేషన్‌ను ఏర్పాటు చేశామని, దీంతో దుకాణాలలో ఎప్పుడు 24, 26 డీగ్రీల ఉష్ణోగ్రత, విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుందని వివరించారు. ఈ మార్కెట్ ద్వారా తామెన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని విద్యార్థులు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు సూర్యాపేటలోని వ్యవసాయ మార్కెట్‌లో ఈ నామ్ పద్దతి గురించి ఇక్కడి అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు మార్కెట్ పరిసర ప్రాంతాలను కలియ తిరిగారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దీన్, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, కళాశాల అధ్యపకులు నాగార్జున కూమార్, రాజశేఖర్, వాణి, వాసవి, వరుణ్, తదితరులు పాల్గోన్నారు.



# అర్హులైన పేదలందరికి గృహాలక్ష్మి, బీసీ,దళిత బంధు, డబుల్ బెడ్‌రూాలను అందించాలి

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్22(మనం న్యూస్)ః** అర్హులైన పేదలందరికి గృహాలక్ష్మి, బీసీ,దళిత బంధు, డబుల్ బెడ్‌రూం అందించాలి న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గృహలక్ష్మి పథకానికి 48752 మంది అర్హత సాధించినట్లు అధికారులు చెబుతున్నారు. కాని నియోజకవర్గానికి 3000 ఇండ్లు ఇస్తే 12000వేల వస్తాయి కానీ మిగతా 36752 మంది పరిస్థితి ఏమిటన్నారు. ఇవి కూడా అరుహలకు కాకుండా ఆర్థికంగా ఉన్నవారికి అధికార పార్టీ నాయకులకు ఇస్తున్నారన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అనర్హులకు ఇవ్వడం వలన పేదలు, పేదలుగా మిగిలిపోతున్నారన్నారు. అర్హులైన వారికి మాత్రమే పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోలెబోయిన కిరణ్, పార్టీ నాయకులు పోలెబోయిన పోలెబోయిన పెద్ద లింగయ్య, వాడకల బయన్న, పోలెబోయిన మధుకర్, సోమన్న, వెంకటయ్య, మల్లేష్, అవిలమ్మ, మంగమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## సోమన్న కుటుంబానికి ఆర్థిక సాయం



**తిరుమలగిరి సెప్టెంబర్ 22 మనం న్యూస్ః** మండల పరిధిలోని తాటిపాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జాటోతు సోమన్న నాయక్(45) శుక్రవారం మృతి చెందాడు. సోమన్న మృతి పట్ల ఆ పార్టీ గ్రామ శాఖ సంతాపం వ్యక్తం చేస్తు మృతుని కుటుంబానికి రూ. 25 వేలను ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ, నర్సయ్య, యాదగిరి, సుదర్శన్, అంజయ్య, ఎర్ర యాదగిరి, బిక్షం, తదితరులు పాల్గోన్నారు.

**రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**

జాటోతు సోమన్న నాయక్ శుక్రవారం మృతి చెందటంతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి మృతుని దేహంపై పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ. 5 వేలను ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ ఎర్ర శోభ, ఎంపిటిసి ప్రవీణ్, సోమన్న, ఉపేందర్, ఐల ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.

# వెంపటిలో గృహ లక్ష్మి ఆశవాహుల ధర్నా



**తుంగతుర్తి సెప్టెంబర్ 22 మనం న్యూస్ః** మండల పరిధిలోని వెంపటి గ్రామంలో గృహలక్ష్మి పథకం కింద గ్రామంలో 410 మంది ధరఖాస్తు చేసుకోగా 310 మందినే అర్హులుగా తీసుకుని, మిగిలిన వారిని అనర్హులుగా తేల్చడంతో ధరఖాస్తుదారులు స్థానిక సర్పంచ్ నివాసం ముందు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... 5 ఎకరాల భూమికి పైన ఉన్న రైతులు, దీంతోపాటుగా పెద్ద భవంతులు కలిగిన రాజకీయ నాయకులకు గృహలక్ష్మి పథకం కల్పించడం ఏంటాని ప్రశ్నించారు. లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పథకం పంపకానికి ముందే నిరసన తెగ తలగడంతో గ్రామంలో పెద్ద ఎత్తున ఆందోళనలు రేకేత్తిస్తున్నాయి.

# ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులుగా ఎన్నికైన జిల్లా శంకర్‌ను సన్మానించిన జడ్పీటీసీ

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్22(మనం న్యూస్)ః** తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులుగా జిల్లా శంకర్ నియమితులైన తర్వాత మొదటి సారిగా అర్వపల్లి శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శంకర్‌ను జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాద్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, పులిచెర్ల ప్రభాకర్, పులిచెర్ల ప్రభు, బైరబోయిన పెద్దులు, సుంకరి, వెంకన్న, చిత్రాల వీరయ్య, మామిడి రవి, పాల్వాయి లింగమల్లు, రసాల రాములు, ఈదుల అర్వపల్లి, రవీందర్‌నాయక్, శ్రీకాంత్, ఆజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాదరి



**తిరుమలగిరి సెప్టెంబర్ 22 మనం న్యూస్ః** పట్టణంలోని మల్లేశ్వరీ థీయోటర్ సమీపంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శుక్రవారం స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతికి గజమాల సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యేను సోమనర్సయ్య శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ పూజ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘునందన్‌రెడ్డి, తిరుమని యాదగిరి, రాంబాబు, లక్ష్మయ్య, కొమ్మినేని సతీష్,తెడ్డు భాస్కర్, ఆంజనేయులు, శ్రీధర్, కొమ్మినేని యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

## ట్రాక్టర్ డీ కొని వ్యక్తి మృతి



**పెన్‌పహాడ్ సెప్టెంబ ర్ 22మనం న్యూస్ః** ట్రాక్టర్ డీ కొని వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సింగిరెడ్డి పాలెం గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుండెపుకుంట తండాకు చెందిన ట్రాక్టర్ సూర్యాపేట నుండి నేరేడు చర్ల వైపుకు వెళుతున్న సమయంలో బైక్ వస్తున్న మునగాల మండలం నారాయణగుడెం కు చెందిన రూత సైదులు(32)ను అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ బైక్‌ను డీ కొనటంతో అక్కడిక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తల్లి దూత యశోద పిర్యాధుమేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్నగౌడ్ పేర్కోన్నారు.

## గ్రేడ్ 1 అధికారిగా మార్కెట్ కార్యదర్శి



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 22 మనం న్యూస్ః** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ఇంచార్జ్ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఫసియోద్దిన్‌కు గ్రేడ్1 కార్యదర్శిగా పదోన్నతి కల్పిస్తు వికారాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు బదిలీ చేసింది.

## ఇండిగ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు పొందిన పేట

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 22 మనం న్యూస్ః** ప్లాస్టిక్ వ్యర్థాలతో ఇటుకలు, టైల్స్‌లుగా మార్చి తద్వారా మున్సిపాలిటీలో ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుతు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న సూర్యాపేట మున్సిపాలిటీకి ఇండిన్ గ్లోబల్ గవర్నెన్సీ సంస్థ గ్లోబల్ ఎక్సిలెన్స్ అవార్డును శుక్రవారం ఆన్‌లైన్ ద్వారా పంపించినట్లు కమీషనర్ రామాంజుల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.... అవార్డు రావడానికి కృషి చేసిన కార్మికులకు, సిబ్బందికి, పాలక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వట్టె జానయ్య యాదవ్ కుటుంబ సభ్యులకు పరామర్శ



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 22 మనం న్యూస్ః** డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ సతిమణి రేణుక, కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. రామ్మూర్తి సతిమణి ఊర గాయత్రి, పోలేబోయిన రాధికలు శుక్రవారం పరామర్శించారు.

## అన్నధానం కార్యక్రమం

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 22 మనం న్యూస్ః** పట్టణంలోని 45వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావని నివాసం నందు ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం వద్ద శుక్రవారం ఆ వార్డు కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్‌లు అన్నధాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గణనాధుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని, నిమజ్జన వేడుకను పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ప్రతి విగ్రహ కమిటీ వినాయకుని విగ్రహం వద్ద అన్నధానం కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో వాంకుడోతు వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మయ్య, శ్రీధర్, కిరణ్, నాగరాజు, లక్ష్మీదుర్గ, అనురాధ, శ్రీకాంత్, భారతి, శిరిష తదితరులు పాల్గోన్నారు.

# యూత్ ఫర్ బెటర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ కిట్స్ పంపిణీ

**మర్రిగూడ, సెప్టెంబర్ 22 (మనం న్యూస్ ):** మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూత్ ఫర్ బెటర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు మరియు నిరుపేద విద్యార్థుల కు 30,000 వేల రూపాయల విలువ అయిన స్కూల్ కిట్స్

35 మంది విద్యార్థుల కి పంపిణీ చేయడం జరిగింది. ఈ కిట్టులో, బ్యాగు, డిక్షనరీ, దేశ భక్తి నాయకుల స్టికర్స్, జామెట్రీ బాక్స్, పెన్నులు,పెన్సిల్లు కలిపి ఒక కిట్టుగా తయారు చేసి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆ సంస్థ సభ్యులు మాట్లాడుతూ మర్రిగూడ మండలంలో ఉన్నటువంటి అందరి నిరుపేద విద్యార్థులకు పక్షాన నిలబడేందుకే ఈ సంస్థ ప్రారంభించామని, గత ఎనిమిది సంవత్సరాల నుంచి సేవా దృక్పథం తో కరోనా సమన్లు నిత్యవసర సరుకులు, స్వామి వివేకానంద జయంతికి రక్తదాన శిబిరాలు, నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ మొదలగు కార్యక్రమాలు చేపడుతున్నామని ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు, స్వామి వివేకానంద స్ఫూర్తి ఆధారంగానే ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని మిగతా యువత అంతా కూడా వివేకానందుని



స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిలివేరు రఘు, పగడాల రఘు, అంజి, శేఖర్, శంకర్, సందేశ్, దశరథ్, పవన్, రమేష్, వెంకటేష్, కిషోర్, పాండు, శ్రీకాంత్, మారి శ్రీశైలం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన బీఆర్ఎస్ యువజన నాయకులు పగిళ్ల రామ్



**మునుగోడు సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన జనగాం నాగరాజు కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 20,000/రూపాయల చెక్కును యువజన నాయకులు పగిళ్ళరాము బాదితుడి కుటుంబానికి అందజేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం లో ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తంలా సీఎం రిలీఫ్ ఫండ్ ప్రభుత్వ పథకాలకు ప్రజలను అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నాయని కొనియాడారు. హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కుసూకుంట్లా ప్రభాకర్ రెడ్డి గారికి ఎంతో రుణపడి ఉంటామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు జనగాం శైలజ నర్సింహ, కంభంపాటి మమత జానీ, అనంతుల వెంకన్న, చందు, శివ ,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సామాజిక వర్గం సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది: ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల, సెప్టెంబర్22(మనం న్యూస్ ):** తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ గౌడ కులస్తుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం గౌడ సంఘం అధ్యక్షులు కూనూరు దాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని గౌడ పెద్దలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని ఇప్పటికే ప్రమాద బీమాను ఐదు లక్షల కు పెంచిందని, మూసి ఉన్న కల్లు దుకాణాలను తెరిపించిందన్నరు. నీరా ప్లాంటును ఏర్పాటు చేసిందని అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు కేటాయించామన్నారు. వచ్చే నెల ఒకటో తేదీన ఆదివారం శంకుస్థాపన



కార్యక్రమం చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రెగులగడ్డ నరసింహ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, కొండ లక్ష్మయ్య గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్ మునుకుంట్ల నాగయ్య గౌడ్, పోట్లపల్లి చిన్న స్వామి గౌడ్, బాలగొని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగాన్ని అభివృద్ధి పరిచిన కేసీఆర్




**గుండాల :** తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో అభివృద్ధి పరిచారని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి ఖలీల్ అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలో చేనేత సహకార సంఘం ముప్పై వ వార్షిక సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు దుడక ఉప్పలయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంతో పాటు చేనేత రంగాన్ని అభివృద్ధి పరచడానికి కార్మికులకు ఎన్నో ప్రోత్సకాలు కల్పిస్తూ అద్భుత సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ చేతన్ అమరేందర్ రెడ్డి తోపాటు సంఘం సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయలను పరిరక్షించాలి..!

### బీఆర్ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ యర్రమల్ల దినేష్..!



**మిర్యాలగూడ సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** ప్రాచీన సంప్రదాయాలను కొనసాగిస్తూ పరిరక్షించాలని మిర్యాలగూడ బీఆర్ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ యర్రమల్ల దినేష్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 19, 37 వార్డు ముత్తిరెడ్డి కుంట లోని మూడు ఏరియాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద యూత్ వైస్ ప్రెసిడెంట్ దినేష్ ఆధ్వర్యంలో సుమారు 5 వేల మందికి పైగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడారు. గణేష్ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని కోరారు. ప్రతి ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. పరమత సహనం పాటిస్తూ ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు

## మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి




**పెద్దఅడిశర్లపల్లి సెప్టెంబరు22(మనంన్యూస్) :** మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భాగంగా పీఏపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వంట కార్మికుల సమ్మె కార్యక్రమంలో భాగంగా ఎంఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట కార్మికులుగా పనిచేస్తున్న మేము,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ,మేము పస్తులు ఉండవలసిన పరిస్థితులు వున్నాయి అన్నారు,మేము పెట్టుబడి పెట్టి వంటలు చేస్తే బిల్లులు కూడా నెలనెలకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అన్నారు, అలాగే కేవలం 1000 రూపాయల వేతనం అందిస్తూ,శ్రమ దోపిడీ చేస్తున్నారు అన్నారు,అనేక పోరాటాల ఫలితంగా గౌరవ ముఖ్యమంత్రి గారు 1000 రూపాయలకు అదనంగా 2000 కలుపుతూ 3000 అందిస్తామని,2022 ఫిబ్రవరి మాసంలో అసెంబ్లీ సాక్షిగా అన్నారు,కానీ నేటికీ అమలు జరగలేదు,దానికి మరొక పోరాటం చేసిన సందర్భంలో 3-2-2023 రోజు జీవో నెంబర్ 8 విడుదల చేసినారు,కానీ పెంచిన వేతనాలు నేటికీ విడుదల చేయలేదు అన్నారు.దానితోపాటు వంట బిల్లులు కూడా ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్నవి అన్నారు,అనేక దఫాలుగా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెల్లినా స్పందించని సందర్భంలోనే ఈనెల 20వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నాము అన్నారు, మరి అయిదు నెలలు గా వంట బిల్లులు పెండింగ్లో ఉన్నవి అన్నారు,అదీకాక రాగి జావ పని అధనముగా చేపిస్తున్నారు,దసరా నుండి అల్పాహారం కూడా ఉంటుంది అంటున్నారు ఇవన్నీ చెయ్యాలి అంటే వంట కార్మికులకు కనీసం రోజుకు రూ,,350/-అయినా చెల్లించాలని అన్నారు,కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి 2022 నుండి ఏరియర్స్ తో సహ పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు అందించాలని డిమాండ్ చేశారు, దానితోపాటు రాగి జావ,అల్పాహారం కూడా తయారు చేయాలంటే వంట కార్మికులకు కనీస వేతనాలు రూ,,26000/-లు, అందించాలని డిమాండ్ చేశారు,ఇవన్నీ ఈనెల 26వ,తేదీ వరకు అందించాలని డిమాండ్ చేశారు,లేనిపక్షంలో సెప్టెంబర్ 27వతేదీన చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం ఉంటుంది అన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భారతమ్మ సుగుణమ్మ ధనలక్ష్మి భాగ్యమ్మ,అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాకుతో పాడి గేదె మృతి



**గుండాల,** మండలంలోని తురకల షాపురం గ్రామ రైతు వీరబోయిన రాములకు చెందిన పాడి గేదె శుక్రవారం రోజున విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండి కురుస్తున్న అకాల వర్షం ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగిపోవడంతో వేద మృతి చెందినట్లు తెలిపారు విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ద్వారానే తమ పాడి గేదె మృతి చెందినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తమ ను ఆదుకోవాలని కోరారు

# మినీ అంగన్వాడీ టీచర్లను గుర్తించింది కేసిఆరే

## – మంత్రి సత్యవతి రాథోడ్

**నల్గొండ- సెప్టెంబర్ 22 (మనం న్యూస్ ):** రాష్ట్రంలో ఉన్న 3989 మంది మినీ అంగన్వాడీ టీచర్లను ఎలాంటి షరతులు లేకుండా ప్రధాన అంగన్వాడీ లుగా అప్గ్రేడ్ చేస్తూ జీఓ జారీ చేసి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపారని,దేశంలోనే మినీ అంగన్వాడీ టీచర్లను గుర్తించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని సమ్మెలు, ధర్నాలు చేసి నష్టపోవద్దు అని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు అడెపు వరలక్ష్మీ మీ రోజు మహిళ శిశు సంక్షేమ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మినీ అంగన్వాడీ టీచర్లు ఎలాంటి సమ్మెలకు,ధర్నాలకు పాల్గొనడం లేదని, టీచర్ విధులు, ఆయా విధులు రెండు నిర్వర్తిస్తూ అదనంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అప్పజెప్పిన విధులను నిర్వర్తిస్తూ,ఆయా వేతనం తీసుకుంటున్న మినీ అంగన్వాడీ టీచర్లను గుర్తించి, న్యాయం చేస్తున్న క్రమంలో ధర్నాలకు పాల్గొనడం లేదని, క్రింది స్థాయి అంగన్వాడీ లను, మినీ అంగన్వాడీ టీచర్లను భయభ్రాంతులకు గురి చేసి, అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న టీచర్ల పై దాడులకు వేరే యూనియన్ల ముసుగు లో ప్రతిపక్షాలు దాడులకు పాల్పడుతూ, విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నారని మినీ అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు (బీ ఆర్ టీ యు అనుబంధం) ఆడెపు వరలక్ష్మీ తెలిపారు. కేంద్రం పట్టించుకోకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ లను గుర్తించి, మెయిన్ అంగన్వాడీ లుగా అప్గ్రేడ్ చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని, తమకు సహకరిస్తున్న మహిళ శిశు సంక్షేమ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్



గారికి,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు సునీత,రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు భారతి,కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు రమణ,సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు కవిత,నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు కవిత, మినీ అంగన్వాడీ టీచర్స్ కమిటీ సభ్యులు శివమ్మ,నాగరాణి,సునీత,పద్మ,మంజుల,నిరోష తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా గణపతి హోమం, కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమం

**భువనగిరి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** భువనగిరి పట్టణం ఆజాద్ రోడ్ లో శివాలయ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వేకువజామున గణపతి హోమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కార్తీక్, వడిచర్ల మహేష్, బాచుపల్లి నరేష్, గార్లపాటి సంపత్, వడిచర్ల విశ్వతేజ, తాడం కేతన్ లు పాల్గొన్నారు. అనంతరం మహాశక్తి స్వరూపిణి అమ్మవారికి మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సుమంగళిగా జీవించాలని మహా శక్తి స్వరూపిణి అమ్మవారిని కుంకుమ పసుపు రూపంలో కొలుసుకొని భక్తిశ్రద్ధలతో, ఉపవాస దీక్షతో జీవితకాలం సుమంగళిగా అమ్మవారి ఆశీస్సులు



ఉండాలని మహిళలు అధిక సంఖ్యలో కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం శివాలయ భక్త భజన మండలి కార్యకర్త అజయ్ వర్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించి గణనాథుని



ఆశీస్సులు పొందారు. అజయ్ వర్మను యూత్ సభ్యులు దేవరకొండ ప్రేమ్ కుమార్, లెంకలపల్లి వేణు, బాచుపల్లి మోహన్ తదితరులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, శివాలయ భక్త భజన మండలి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన సోలిపురం అరుణ



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన పోరాటం ఫలితంగానే 33 శాతం చట్టసభలలో రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఉద్యమం చేపట్టిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బి ఆర్ ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్సీ కవితను, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం సోలిపురం అరుణ స్వయంగా 500 పోస్టు కార్డులను ఉద్యమ రూపంలో పంపించడం అభినందనీయమన్నారు.

# మండల సర్వసభ సమావేశం

**త్రిపురారం,సెప్టెంబర్22 మనం న్యూస్ :** త్రిపురారం మండల కేంద్రంలోలి లిమండల ప్రజా పరిషత్ కార్యాలయంలోలి లిసర్వసభలి సమావేశానికి హాజరై మాట్లాడిన లిజిల్లా పరిషత్తు వైస్ తిరిగి పెద్దులు, నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి త్రిపురారం మండల లిమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభలి సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీపీ అనుముల పాండారమ్మ,%డ% శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి ధనావత్ భారతి,వైస్ ఎంపీపీ అవిరేండ్ల మట్టయ్య, ఎమ్మార్వో జి ప్రమీల, ఎంపీడీవో అలివేలు మంగమ్మ,హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



అధికారులు నాయకులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సాయ సహకారాలు అందించాలని అన్నారు. పాల్గొన్నవారు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం



**త్రిపురారం,సెప్టెంబర్22 మనం న్యూస్ :** ఆర్థిక సాయం అనుముల శ్రీనివాస్ రెడ్డిలి త్రిపురారం గ్రామం యందు దుబ్బ కాలనీలో పడిశల లింగమ్మ మరణించడం జరిగింది గ్రామ సర్పంచ్ వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది వారి వెంట వార్డ్ మెంబర్లు అవిరెండ్ల అశోక్, బైరం నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పలు గణేష్ మండపాలను సందర్శించిన డాక్టర్ అంజి యాదవ్



**కోదాడ,సెప్టెంబర్ 22మనం న్యూస్:** మండల పరిధిలోని నల్లబండగూడెం ద్వారకుంట చిమిరియాల గుడిబండ గ్రామాలలో గణేష్ మండపాలను సందర్శించిన ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపాల కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.గణేష్ నిమజ్జనం సమయంలో అధికారుల సలహాలు సూచనల మేరకు నిమజ్జనాలు జరుపుకోవాలని కమిటీ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యూత్ నల్లబండగూడెం,గణేష్ యూత్ చిమిర్యాల,ఫ్రెండ్స్ యూత్ గుడిబండ,గణేష్ ఉత్సవ కమిటీ గుడిబండ,ఏబికె యూత్ ద్వారకుంట తదితరులు పాల్గొన్నారు.

# రేపు రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్న వేముల వీరేశం



**నకిరేకల్,సెప్టెంబర్ 23,(మనం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం రేపు ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్న వేముల వీరేశం.బీఆర్ఎస్ పార్టీ సిట్టింగులకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో గత నెల రోజుల క్రిందట ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన నుండి వేముల వీరేశం ఏ పార్టీ కండువా కప్పుకుంటాడు అని నకిరేకల్ నియోజకవర్గంలో ప్రజలందరూ చర్చించుకోవడం జరిగింది.మొత్తం మీద ఆ యొక్క సస్పెన్షన్కు తెర పడడం జరిగింది.రేపు రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. వీరేశంతో పాటు కొంత మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

# మల్లెపల్లి లో పోషణ మహాసభ



**వలిగొండ, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో శుక్రవారం వలిగొండ అంగన్వాడి సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక పదార్థాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ చాగంటి శైలజ మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పుడు మంచి పోషకాలను తీసుకోవాలని నాలుగో నెల నుండి తొమ్మిదవ నెల వరకు 180 ఐరన్ మాత్రలను తీసుకోవాలని ఆమె సూచించారు. ఇలా తీసుకోవడంతో ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని ఆమె అన్నారు. అంగన్వాడీలు అందిస్తున్న సేవలను క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు, సూపర్వైజర్ ధనమ్మ, హేమలత, అంగన్వాడీ టీచర్లు నిర్మల, బాల విజయ, ఆర్ సునీత, పద్మావతి, ఉపేంద్రమ్మ, సోమేశ్వరి, నాగమణి, కలమ్మ పుణ్యవతి, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించండి

## :సీపీఎం పార్టీ అడవిదేవులపల్లి మండల కో కన్వీనర్ : కుర్రా శివ నాయక్

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 22, (మనం న్యూస్ ) :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకం కార్మికులను శుక్రవారం నాడు సీపీఎం పార్టీ అడవిదేవులపల్లి మండల కో కన్వీనర్ కుర్రా శివ నాయక్ కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన 2000/ రూపాయల వేతనం వెంటనే అమలు చేయాలని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుండి ఏరియర్స్ తో సహా చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా తెలంగాణలో కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెంచిన వేతనాలు ఏరియార్స్ తో సహా చెల్లించాలి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేతనాలు పెంచుతున్నామని మరోసారి ప్రకటించారు. జీవో నెంబర్ 8 విడుదల చేస్తూ పెంచిన 2000 రూపాయల వేతనం నేటి నుండి అమలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితమైందని నేటికీ అవి ఇవ్వలేదని అన్నారు అది తక్కువ పెంచిన రెండువేల తో కలిపి నెలకు 3000 రూపాయల వేతనంతో ఎలా పనిచేయాలని ప్రశ్నించారు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్త మెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలని అవసరమైన చోట వంట సామాగ్రి సబ్సిడీపై గ్యాస్ కాటన్ యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలని ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వంట చేసిన బిల్లులు రాక కార్మికులు అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక కుటుంబాలు గడవక అర్ధాకలితో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముల్గే నక్క మీద తాటి పండ్లు పడ్డ చందంగా ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే మెనూ చార్జీలు పాత మెనూకే సరిపోకపోగా కొత్త మెనూ ప్రకారం వండి పెట్టమని కార్మికులను అనేక ఇబ్బందులకు, భయాందోళనలకు గురి చేస్తూ వేధిస్తున్నారని అన్నారు అంగన్వాడి కేంద్రాల మాదిరిగా పాఠశాలలకు ప్రభుత్వమే గుడ్లు సరఫరా చేయాలని, వంటకు సరిపడా గ్యాస్ పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని కార్మికులకు ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తదితర సమస్యల పరిష్కారించలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన పథకాన్ని ఎత్తివేసే



ఆలోచనలో భాగంగానే పాఠశాలల్లో నాసిరకం భోజనం పెడుతూ, సగం విద్యార్థులను ఈ పథకానికి దూరం చేసారు.ఇప్పుడు ఏకంగా ఈ పథకాన్నే ఎత్తివేస్తున్నారు. కేవలం ప్రభుత్వం ఇచ్చే 100రూపాయలతో నెలంతా విద్యార్థులు భోజనం చేయగలరా. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరూ పేద మధ్యతరగతి విద్యార్థులు మధ్యాహ్న భోజన కార్మికులు నిరుపేదలు కాబట్టి ప్రభుత్వం తక్షణమే ఈ డిమాండ్లను పరిగణంలో తీసుకొని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈనెల 28 నుండి సమ్మెలు పోరాటాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.

# ఆరోగ్య - ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న భిక్షపతికి ఆర్థిక సహకారం



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** కుటుంబాన్ని పోషించే కుటుంబ యజమానికి ఆరోగ్య సమస్యలు వస్తే ఆ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే భయం కలుగుతుంది. ఆత్మకూరు గ్రామంలో టెంపో ఆటో డ్రైవర్ గా పని చేసిన నిరుపేద కుటుంబానికి చెందిన ఉగ్గె భిక్షపతి చిన్న వయస్సులో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా వారి పరిస్థితిని చూసి స్థానిక శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోరే మల్లేశం మరియు సభ్యులు చేయి చేయి కలిపి తమకు తోచిన సాయంగా మొత్తం రూ.17,500 నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రంగ శ్రీను, మొల్గూరి సత్యనారాయణ, జన్నాయికోడె మురళి, లోడి రవి, రాగటి సత్యనారాయణ, తవిటి వెంకటేశ్వర్లు, తవిటి హరిబాబు, పాశం నరేష్, పంజాల మదు, సాధు కార్తీక్, పంజాల రాజు, మల్గ క్రాంతి, తౌండల అనిల్, కోరే మహేష్, నాతి వినయ్, లోడి మహేష్, పంజాల మహేష్, చేపురి సాయి సోమేశ్వర్, ఎలగందుల సాయి, లోడి మణికంత, కోరే హరీష్, ఎలిమినేటి శాంతి, కదిరే శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యునిగా ఎన్నికైన జిల్లా శంకర్



**నల్గొండ- సెప్టెంబర్ 22 ( మనం న్యూస్ ) :**
నల్గొండ జిల్లా కనగల్లు మండలం రేగట్ట గ్రామానికి చెందిన జిల్లా శంకర్ కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ నాయకుని గుర్తించిన సీఎం కేసీఆర్ కు, మంత్రి జగదీశ్వర్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కు, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి నల్గొండ జిల్లా శాసనసభ్యులందరికీ, కృతజ్ఞతలు తెలిపిన శంకర్.

# సి.యం సహాయ నిధి పేదలకు వరం:ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 22, (మనం న్యూస్ )** : నల్లగొండ జిల్లా: మిర్యాలగూడ ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ నందు....అడవిదేవులపల్లి మండలం, బంగారి కుంట తండా గ్రామానికి చెందిన కుర్ర విజయలక్ష్మీ కు మంజూరైన 38,500 వేల రూపాయల విలువగల సి.యం సహాయ నిధి చెక్కును. శుక్రవారం నాడు నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని సి.యం సహాయ నిధి గొప్ప వరం అని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని, ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని



సీఎం కేసీఆర్ కు ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో %దీ=ా% మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచర్ల ఎంపిటిసి కుర్ర కాంతి కృష్ణ కాంత్,బిఆర్ఎస్ నాయకులు శ్రీను పాల్గొన్నారు.

# యాదవ సంఘం భవన నిర్మాణానికి నేడు భూమి పూజ



**చిట్యాల, సెప్టెంబర్ 22(మనం న్యూస్ ):** నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య నిధుల నుండి యాదవ భవన నిర్మాణం కోసం ఈనెల 23న శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు.ఈ కార్యక్రమానికి అతిధులు జడల ఆది మల్లయ్య మార్కెట్ కమిటీ చైర్మన్, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ చైర్మన్ అతిధులుగా పాల్గొంటారు. కావున యాదవ సంఘం పెద్దమనుషులు, యాదవులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నారబోయిన శ్రీనివాస్ తెలియజేశారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్

**నల్గొండ- సెప్టెంబర్ 22 (మనం ప్రతినిధి ) :** గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పండ్లను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణ చారి పరిశీలించారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని వల్లభురావు చెరువు, బిమాసముద్రం ప్రాంతాల్లో జరగబోయే గణేష్ నిమర్జనం పనులను పరిశీలించి అనంతరం మాట్లాడారు. నిమజ్జనానికి తగిన ఏర్పాట్ల చేయాలని సిబ్బందికి సూచించారు. బీమా సముద్రానికి వెళ్లడానికి, చర్లపల్లి నుండి బీమాసముద్రం వరకు ఉన్న గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మత్తు చేయాలని,విగ్రహాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. చిన్న విగ్రహాలన్నీ వల్లభాయ్ చెరువుకు, 12 ఫీట్లు గల విగ్రహాలను భీమ సముద్రానికి పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు డిఈ అశోక్, ఏఈ దిలీప్, ఎస్సై శ్రీనివాస్, ప్రదీప్, సంబంధిత కాంట్రాక్టర్లు ఉన్నారు.



**మొక్కలు నాటిన కమిషనర్...**

హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రమణాచారి వల్లభరావు చెరువు ప్రాంతంలో మొక్కలు నాటి నీటిని పట్టారు. నల్లగొండ పట్టణ ప్రజలు వారి ఇంటి పరిసరాలను శుభ్రంగా చేసుకుని నీరు నిలవకుండా జాగ్రత్త తీసుకోవాలని కోరారు.

# ఘనంగా గణనాథుని పూజలు



**వలిగొండ, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):**

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వలిగొండ మండలం వర్కట్పల్లి గ్రామంలో వినాయకుని పూజ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రి లీగల్ ఎయిడెడ్ క్లినిక్ సమావేశం

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** శుక్రవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రైతు వేదికలో శుక్రవారం అగ్రి లీగల్ ఎయిడెడ్ క్లినిక్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ సంస్థ ప్యార లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ ఇతరులపై హింస వీడి స్నేహభావంతో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల పై, పలుచట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో మహేష్, రాజు, కనకయ్య, రాములు, లక్ష్మి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# 10 రోజులుగా నిరసనలు పట్టించుకోని ప్రభుత్వం

**- నాంపల్లి మండలాన్ని చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం**
**- నాంపల్లి మండలాన్ని డివిజన్ చేసేదాకా నిరసన ఆగదు**



**నాంపల్లి** : ఈరోజు నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో జరుగుతున్న నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేయాలని రిలే నిరాహార దీక్షలు పదవ రోజుకు చేరుకున్నాయి ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజాచారి, సంఘీభావం తెలిపి మాట్లాడుతూ పాలకులు ఇప్పుడైనా ఈ మండలం మీద దృష్టి పెట్టి తక్షణమే నాంపల్లి మండల రెవిన్యూ డివిజన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు నాంపల్లి మండలంలో ఉన్న సబ్బండ వర్గాలు అందరూ వచ్చి దీక్షలో కూర్చుని సంఘీభావం తెలుపాలని అన్నారు పాలకులకు కళ్ళు తెరిపించే విధంగా ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా అన్ని గ్రామ పంచాయతీల తీర్మానాలు తీర్మానాలు చేసి పైకి పంపాలని మండల పరిషత్ సమావేశం నిర్వహించి రెవెన్యూ డివిజన్ కోసం చిత్తశుద్ధి ఉంటే తక్షణమే తీర్మానాలు చేసి పంపాలని సంఘీభావం తెలపాలని ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి లిఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, అంబేద్కర్ యువ కేంద్రం జాతీయ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదేపాక వేలాద్రి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక అరుణ, యువ అడ్వకేట్ కోరే కిషన్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్ , బిసి సంఘం మండల నాయకులు పన్నాల మల్లయ్య, శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్, విజయం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్. సైదులు, వెంకటయ్య, రాములు ,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల నిధులు మళ్లింపు కేసిఆర్ రాజకీయ లబ్ధి కోసమే

**- బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు**
**పి.వి శ్యాంసుందర్ రావు**




**భువనగిరి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** తెలంగాణ తిరుపతి దేవస్థానం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయాల నుండి సుమారు 10 కోట్ల రూపాయలు కామారెడ్డి నియోజకవర్గానికి నిధులు మళ్లించి దేవాలయ నిధులతో రాజకీయాలు చేస్తున్నారని బిజెపి పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పీ.వీ శ్యాంసుందర్ రావు ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి బిజెపి పార్టీ నుంచి స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే ఇటీవల సీఎం కేసీఆర్ కామారెడ్డిలో అసెంబ్లీ ఎన్నికల పోటీకి తన పేరును ప్రకటించడంతో అభివృద్ధి పేరిట ఇతర దేవాలయాల నిధులను మళ్లించి రాజకీయాలు చేయడం శోచనీయమన్నారు. హిందూ మతంపై, దేవాలయాలపై ప్రేమతో చేసింది కాదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అభివృద్ధికి నోచుకోని ఎన్నో దేవాలయాలు , మఠాలు నేటికీ ఇక్కడి దేవాలయాల అభివృద్ధిని పట్టించుకోకపోవడం నిధులను మళ్ళించడం సరియైనది కాదని ఆయన అన్నారు. దేవాలయంలో భక్తుల ద్వారా సమకూరిన నగదు, బంగారు, వెండి ఇతరతర వస్తువులు ఆయా దేవాలయాలకు ఖర్చు చేయవలసిన నిబంధన ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మళ్లించి భక్తుల మనోభావాలకు విరుద్ధంగా నిధులను మళ్లించి రాజకీయ కుట్రలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని దేవాలయ పునరుద్ధరణకు నిధులు కేటాయించి ఆలయాలు అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్ల నర్సింగ్ రావు, పడాల శ్రీనివాస్, పోతంశెట్టి రవీందర్ పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న నవరాత్రుల ఉత్సాహాలు



**మాడుగుల పల్లి సెప్టెంబర్ 22 (మనం న్యూస్ ):** మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ యూత్ వినాయక మండపం వద్ద తీగల సైదులు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలిసి మెలిసి పాడి పంటల సమృద్ధిగా పండాలని అన్నారు అదేవిధంగా కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ వినాయక చవితి. అందరూ కలిసిమెలిసి శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కల సాయిలు మామిడి జానయ్య, పాల్వాయి సాగరు అలంపల్లి కరుణాకర్ చెరుకుపల్లి సోములు రవి శేఖర్ సైదులు యూత్ కమిటీ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధార్మికతను కేసీఆర్ రాజకీయం చేస్తున్నారు

**యాదాద్రి ఆలయ నిధుల తరలింపును ఖండించిన : కర్రె ప్రవీణ్**



**యాదగిరిగుట్ట , సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ధార్మిక కేంద్రాలను రాజకీయం చేయడానికి చూస్తుందని అందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయబోయే కామారెడ్డి నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి యాదగిరిగుట్ట దేవస్థానం నిధుల నుండి 5 కోట్లు విడుదల చేయాలంటూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేయడంపై విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి దేవాలయ నిధులను సిఎం కేసీఆర్ తన సొంత రాజకీయాల కోసం వాడుకోవడం దుర్మార్గమని, యాదాద్రి భువనగిరి జిల్లాలో అభివృద్ధికి నోచుకొని దేవాలయాలు ఎన్నో ఉన్నాయని అభివృద్ధి చేయాలనుకుంటే వాటిని చేయాలని తెలిపారు. దేవాదాయ కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలని లేదంటే నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.......... యాదాద్రి దేవస్థానం నుండి ఐదు కోట్ల నిధులను ముఖ్యమంత్రి కెసిఆర్ పోటీ చేయబోయే కామారెడ్డి నియోజకవర్గంలోని దేవస్థానాలకు కేటాయించడంపై పలు రాజకీయ పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వెలిమినేడు పి హెచ్ సి లో పోషణ మాసము వారోత్సవాలు



**చిట్యాల, సెప్టెంబర్ 22(మనం న్యూస్ ):** చిట్యాల మండలం వెలిమినేడు ఆరోగ్య కేంద్రం పరిధిలో పోషణ మాసం వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి శ్రేయస్కరమని, రక్తహీనత వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను, మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను ఐసిడిఎస్ ఏసీ డిపిఓ వెంకటమ్మ గర్భిణీ స్త్రీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ యు. నరసింహ, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశాలు, ఇతరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ..

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 22 మనం న్యూస్:**
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నల్గొండ వారు జర్నలిస్టుల పిల్లలుఎవరైతే ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారో వారు ప్రభుత్వం తరఫున 50 శాతం రాయితీ ఇవ్వాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ను వ్రాత పూర్వకంగా అభ్యర్థించడం జరిగింది. ఈ అభ్యర్థనను స్వీకరించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా ప్రైవేటు పాఠశాలలకు 50 శాతం రాయితీ గురించి సమాచారం అందివ్వడం జరిగిందని తద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలు స్కూల్ ఫీజులో 50% రాయితీ ని పొందవచ్చునని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ తెలియజేసింది.

## వినాయక నిమజ్జనాల ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సుధాహేమేందర్ గౌడ్.

### యాదాద్రి ప్రజలకు 3 పార్కులు అందుబాటులోకి రానున్నాయి..



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):**
యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని అదే విధంగా నిమజ్జోత్సవాలకు పట్టనములోని సాకలిగిద్ద వద్ద ఏర్పాటు చేసిన ఏర్పాట్లను యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ పరిశీలించారు. అనంతరం 5వార్డు లో జరుగుతున్న వాటర్ పైప్ లైన్ వర్కును పరిచిలించి, మార్కెట్ వద్ద 11.వార్డులో నూతనంగా అభివృద్ధి చేస్తున్న పార్కును పరిశీలించి తగు సూచనలు చేశారు . సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్టలో అతి త్వరలో ప్రజలకు మూడు పార్కులు అందుబాటులోకి రానున్నాయని అన్నారు . పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషర్ బాలకృష్ణ , 11వార్డు కౌన్సిలర్ తాల్లపల్లి నాగరాజు, %ూజు% నవీన్ గౌడ్,%ాఱ% కిరణ్ బాబు, సాయి,%దీ% అంబేత్కర్,గడ్డం చెంద్రం తదితరులు వున్నారు.